# పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- వివిధ పార్టీల నుంచి పలువురు నాయకుల చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం



తుంగూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సారంగాపూర్, నవంబర్ 21: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో ఓగుల అజయ్‌తో పాటు పలువురు, కొల్వాయి తదితర గ్రామాల్లో పలువురు సంజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా సంజయ్ కుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వాలు చేయని విధంగా సీఎం కేసీఆర్ పాలన చేపడుతున్నారని అన్నారు. రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీలు

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 21: బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఫ్లవర్ మార్చంట్స్ మజీద్, ముజాహిద్‌తో పాటు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వీరికి సంజయ్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

## సీఎం పర్యటనపై సభా స్థలి పరిశీలన



పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న రమణ

జగిత్యాల, నవంబర్ 21: జిల్లా కేంద్రంలో ఈనెల 26న సీఎం కేసీఆర్ బహిరంగ సభ నిర్వహించనుండగా, ఎమ్మెల్సీ రమణ, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయం గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటస్వామి, సీఐ నటేశ్‌తో ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, వొల్లెం మల్లేశం, వొద్ది రామ్మోహన్, అరుముల్ల పవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ




పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

జగిత్యాల, నవంబర్ 21: కరీంనగర్ లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17, 18,19 తేదీల్లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో 15 రాష్ట్రాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన 54 మంది క్రీడాకారులు పాల్గొని 48 పథకాలు సాధించారని జిల్లా స్పోర్ట్స్ కరాటే – డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కటా, కుమ్మితే( ఫైట్) సబ్–జూనియర్, జూనియర్, క్యాడెట్, సీనియర్ బాలుర, బాలికల కటా, కుమ్మితే(ఫైట్ ) విభాగల్లో ప్రతిభ కనబర్చి పథకాలు సాధించిన విద్యార్థులను సినీహీరో సుమన్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, చైర్మన్ వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్ ఎం లింగయ్య, అనంతుల కాంతారావు, తిరుమల నరేశ్, రాపర్తి రాము, ఆముద సంతోష్, గొల్లపల్లి శృతి తదితరులు అభినందించారు.

## సెర్ప్ కొనుగోలు కేంద్రాల సందర్శన

జగిత్యాల రూరల్, నవంబర్ 21: కల్లెడ, తక్కళ్లపల్లి, అనంతారం, లక్ష్మీపూర్, తిర్మలాపూర్, పొరండ్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సెర్ప్ ఏపీఎం గంగాధర్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. 15 కేంద్రాల నుంచి 26,460 క్వింటాళ్లు, అర్బన్ మండలంలో 4 కేంద్రాల నుంచి 4840 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీలు, వీవోఏలు, కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో ఎక్సైజ్ అధికారుల దాడులు

సారంగాపూర్, నవంబర్ 21: రేచపల్లి సమీపంలోని గిరిజన తండాల్లో మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 వందల లీటర్ల బెల్లం పానకం, 21 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అలాగే మ్యాడారం తండాకు చెందిన బనావత్ జగన్ అనే వ్యక్తి తన బైక్‌పై 10 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. దాడుల్లో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, సిబ్బంది మోహన్‌లాల్, గట్టయ్య, చంద్రశేఖర్, సుమలత పాల్గొన్నారు.



నాటుసారాను పారబోస్తున్న దాడులు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

# బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించుకుందాం

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ
- నాయీబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి హాజరు

జగిత్యాల, నవంబర్ 21: బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించి గెలిపిద్దామని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్‌బీ గార్డెన్‌లో మంగళవారం నాయీబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి జీ రాజేశం గౌడ్, యువ నాయకుడు ఎల్ కార్తికేయ హాజరయ్యా రు. జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌ను కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎల్ రమణ కోరారు. నాయీ బ్రాహ్మణుల కోసం 250 యూనిట్ల కరెంట్ ఉచితంగా అందజేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. ఎన్నికల ఇన్‌చార్జి రాజేశం గౌడ్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ప్రతి కులానికి స్థలాలను ఇచ్చి భవనాలకు నిర్మించడానికి నిధులు కేటాయించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు మా నాల కిషన్, టౌన్ అధ్యక్షుడు రాచర్ల విజయ్, ప్రధాన కార్యదర్శి గంగిపల్లి వేణు మాధవ్, ఉపాధ్యక్షుడు బండి గంగారాం, సహ కార్యదర్శి మూడపల్లి మధుసూదన్, నాయీ బ్రాహ్మణ సంఘ కార్యకర్తలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలను రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశాం

**బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్**

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 21: జగిత్యాల పట్టణాన్ని రూ. వెయ్యికోట్లతో అభివృద్ధి చేశామని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులు కండ్ల ముందే కనబడుతున్నాయని, అభివృద్ధిపై శ్వేతపత్రాన్ని సైతం విడుదల చేశానని, కావాలంటే చూసుకోవాలని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 17, 18, 20, 36 వార్డుల పరిధిలోని రామాలయం, అంగడిగద్దెల వద్ద, జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట గ్రామాల్లో సంజయ్‌కుమార్ మంగళవారం రాత్రి కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరోసారి అవకాశం కల్పించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

అంగడిగద్దెల వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో బీసీ సంక్షేమ సంఘం నాయకుడు గాజుల నాగరాజు, మరో 30 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి

**జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత**

**సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం**

జగిత్యాల రూరల్, నవంబర్ 21: నియోజకవర్గంలో అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. రఘురాములకోట, తిమ్మాపూర్ గ్రామాల్లో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎమ్మెల్యే సతీమణి రాధికతో కలిసి మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజయ్య, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రాజేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు కల్లూరి హరీశ్, నాయకులు బియ్య సాగర్, సురేశ్, రంజిత్, పాలెపు మల్లేశ్, ఆరె గంగన్న, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న వసంత, రాధిక